21 AUG 2020 ANDHRA J OTHI



యానాం: తగ్గని వరద నీరు

**యానాంలో..** 21 AUG 2020

యానాం, ఆగస్టు 20: రాజీవ్‌గాంధీ బీచ్ ముఖద్వారం వద్ద ఫెర్రీ రోడ్డులో వరద నీరు రోడ్డుపైనే ఉండడంతో ముంపు ప్రాంత వాసులు పడవలపై ప్రయాణం సాగిస్తున్నారు. జీఎంసీ బాలయోగినగర్, అయ్యన్ననగర్, ఫ్రాన్స్ తిప్ప, ఓల్డ్‌రాజీవ్‌నగర్, గురుకృష్ణపురం, కోన వెంకటరత్ననగర్, ఫెర్రీరోడ్డు ప్రాంతాలు ముంపులోనే ఉన్నాయి. బాధితులకు స్థానిక వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో అల్పాహారం, భోజనంతోపాటు ఒక్కో ఇంటికి రోజుకు రెండు టిన్నుల మంచినీటిని సరాఫరా చేస్తున్నారు. ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని మంత్రి మల్లాడి కృష్ణారావు, పరిపాలనాధికారి శివరాజ్‌మీనా పర్యవేక్షిస్తున్నారు.



యానాంలో వరద నీటిలో ఉన్న ఓ ఇల్లు

ENADU 21 AUG 2020



యానాంలోని గురుకృష్ణాపురంలో నీటిలో నానుతున్న ఇళ్లు

**యానాం:** యానాం ప్రభుత్వాసుపత్రికి స్థానిక దాతలు బస్సా నాగశంకర్, చింతా శివ, కొండమూరి వెంకట్రావు, ముమ్మిడి యశ్వంత్ గురువారం నాలుగు ఆక్సిజన్ సిలిండర్లు, ఒక ఆర్వో సిస్టంను అందించారు.

**యానాం:** యానాంలో గురువారం 28 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా ఇద్దరికి పాజిటివ్ వచ్చినట్లు పరిపాలనాధికారి శివరాజ్‌మీనా తెలిపారు. దీంతో మొత్తం కేసుల సంఖ్య 574కి చేరిందన్నారు.

**యానాం:** వరద తగ్గుముఖం పట్టినా యానాంలోని పలు ప్రాంతాల్లో బాధితులకు కష్టాలు తీరలేదు. వందలాది ఇళ్ల చుట్టూ నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆరోగ్యశాఖామంత్రి మల్లాడి కృష్ణారావు ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకుంటూ అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. పరిపాలనాధి

ఆహార పొట్లాలను పంపిణీ చేశారు.

SAKSHI 21 AUG 2020



యానాంలో ఇంకా ముంపులోనే ఉన్న గృహాలు

## ముంపులోనే పలు ప్రాంతాలు

యానాం: గౌతమీగోదావరి వరద ఉధృతికి మునిగిపోయిన పలు గృహాలు గురువారం సైతం ముంపులోనే ఉన్నాయి. ముఖ్యంగా కోన వెంకటరత్నంనగర్, ఫెర్రీరోడ్‌లోని గృహాలు, ఫ్రాన్స్ తిప్ప, ఓల్డ్ రాజీవ్ నగర్ తదితర ప్రాంతాలు ఇంకా నీటిలోనే నానుతున్నాయి. బాధితులకు ఆహార పొట్లాలు, తాగునీరు తదితర సామగ్రిని చేర వేస్తున్నారు. వరదలో నష్టపోయిన బాధితులను ఆదుకోవాలని సీఎం నారాయణసామికి పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు హుటాహుటిన పుదుచ్చేరికి వెళ్లి గౌతమీగోదావరి ఏటిగట్టును పటిష్టపరచాలని, నష్టపోయిన బాధితులను ఆదుకోవాలని కోరారు.

PRAJA SAKTHI 21 AUG 2020

**యానాంలో** వెంకట రత్ననగర్, బీచ్ రోడ్, రాజీవ్ నగర్‌లో వరద బాధితులకు మన యానాం బృందం వేయి ఆహార పొట్లాలు, అగ్గిపెట్టెలు, కొవ్వొత్తులను పంపిణీ చేసింది.

## జాతీయ వైజ్ఞానిక దృక్పథం దినోత్సవం జయప్రదం

యానాం : జాతీయ వైజ్ఞానిక దక్పథం దినోత్సవాన్ని జెవివి ఆధ్వర్యంలో జయప్రదం చేశామని జెవివి రాష్ట్ర కార్యదర్శి కెవివి సత్యనారాయణ అన్నారు. సమాజాభివద్ధికి అడ్డంకిగా భారతదేశంలో మతతత్వ శక్తులు పనిచేస్తున్నాయన్నారు. కొన్ని దుష్ట శక్తులు తమ ఉనికిని చాటు కోవడం కోసం ప్రజలను కులాలు, మతాల పేరుతో విభజించి మూఢత్వాన్ని పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. వీటికి వ్యతిరేకంగా ప్రతిఒక్కరూ పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు ప్రసాద్, దాట్ల దేవాదనంరాజు, ఆనాల వీరభద్రరావు, అబిబుల్లాఖాన్, న్యాయవాది కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు..